

రంజాన్ వేళలు

ఇఫ్తార్ గురువారం	6:24
సహర్ శుక్రవారం	4:55

అభివృద్ధి పనులకు భూమిపూజ

కథలాపూర్, మార్చి 13: మండలంలోని గంభీర్‌పూర్‌లో బుధవారం అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ భూమిపూజ చేశారు. ఉపాధిహామి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, పాఠశాలలో మరుగుదొడ్లు, బోర్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చౌదరి, పోతు రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, తదితరులు ఉన్నారు.

ఉత్తర తెలంగాణపై బీజేపీ నజర్



జగిత్యాల నుంచే జైత్రయాత్రకు కమలనాథుల దృష్టి

ఇప్పటికే నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా అర్వింద్ ఎంపిక

18న జగిత్యాలకు ప్రధాని నరేంద్రమోదీ

జగిత్యాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణలోని అన్ని లోక్‌సభ స్థానాలపై బీజేపీ అధిష్ఠానం నజర్ పెట్టింది. ఈ నేపథ్యంలో జగిత్యాలలో భారీ బహిరంగసభ నిర్వహించడానికి కమలనాథులు సన్నద్ధం అవుతున్నారు. నేరుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీని రంగంలోకి దించి ఎన్నికల శంఖారావాన్ని పూరించడానికి ప్రణాళిక రూపొందించారు. ఉత్తర తెలంగాణ జిల్లాలోని జగిత్యాల నుంచే బీజేపీ ఎన్నికల జైత్రయాత్రను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను మరోమారు కదనరంగంలోకి దించుతున్నట్లు పార్టీ ప్రకటించింది. మిగిలిన ప్రధాన పార్టీల కంటే అభ్యర్థి ప్రకటనలో బీజేపీ ముందంజలో ఉంది. ఇదే తరహాలో ప్రచారంలోనూ ముందంజలో ఉండడానికి కమలనాథులు కసరత్తులు చేస్తున్నారు.

● ఎన్నికల్లో సత్తాచాటేందుకు..

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. పార్టీకి గట్టిపట్టు ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని లోక్‌సభ స్థానాలపై పార్టీ అధిష్ఠానం భారీ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా జగిత్యాల నుంచి ఎన్నికల ప్రచార జైత్రయాత్రను నిర్వహించడానికి సన్నాహం అవుతోంది. ఉత్తరతెలంగాణలో కీలకమైన జగిత్యాల నుంచి ప్రధాని ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీనిచ్చిన ధర్మపురి అర్వింద్ ఎంపీగా గెలుపొంది మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవితను ఓడించారు. సమీపంలోని ఆదిలాబాద్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాలను సైతం బీజేపీ కైవసం చేసుకుంది. ఈ క్రమంలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ మళ్లీ విజయం సాధించేందుకు, మరిన్ని స్థానాలపై కన్నేసిన పార్టీ అధిష్ఠానం పకడ్బందీగా వ్యవహరిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీతో పసుపు బోర్డు ప్రకటన చేసి సఫలీకృతమైంది. జగిత్యాలలో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభకు అవసరమైన మైదానం ఎంపిక, ఏర్పాట్లపై కమలనాథులు దృష్టి సారించారు. జగిత్యాల మైదానాన్ని నేషనల్ సెక్యూరిటీ గార్డ్ దళం ఆదీనంలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. భారత వాయుసేన హెలీకాప్టర్లు జగిత్యాల పట్టణ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏరియాల్ సర్వే చేయనున్నట్లు బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

● 18న భారీ బహిరంగ సభ..

దక్షిణాది రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాలలో ఈనెల 18వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారీ బహిరంగ సభ షెడ్యూల్‌ను బీజేపీ నేతలు ఖరారు చేశారు. రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించే ఎన్నికల ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్‌ను బీజేపీ ప్రకటించింది. ఈనెల 15,16,18వ తేదీల్లో మూడు లోక్‌సభ స్థానాల పరిధిలో ఆయన ప్రచారం చేయనున్నారు. 15వ తేదీన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో రోడ్ షోలు, 16వ తేదీన నాగర్‌కర్నూల్‌లో బహిరంగ సభ, 18వ తేదీన జగిత్యాలలో ఎన్నికల బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించను న్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. కాగా ఈనెల 4వ తేదీన ఆదిలాబాద్‌లో, 5వ తేదీన పటాన్‌చెరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పదిహేను రోజులు గడవకముందే మరోమారు ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో పర్యటించనుండడం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

● భారీగా జన సమీకరణకు ప్రయత్నాలు..

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి జనాన్ని సమీకరించడానికి కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగా ఆయా జిల్లాల బీజేపీ అధ్యక్షులు, పార్లమెంట్ ఇన్‌చార్జిలు, ప్రభారీలు ఎక్కడిక్కడ ఉండి పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ నేతృత్వంలో ఆయా జిల్లాల పార్టీ అధ్యక్షులు, ఇతర బాధ్యులు జనసమీకరణ ఏర్పాట్లపై దృష్టి సారించారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు జనాన్ని సమీకరించడం, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం, ట్రాఫిక్, ఇతర మౌలికవసతులపై కమలనాథులు కసరత్తులు చేస్తున్నారు.

● కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లో తేలని అభ్యర్థిత్వం...

లోక్‌సభ ఎన్నికలకు ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తున్నాయి. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి సంబంధించి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అభ్యర్థిత్వాన్ని బీజేపీ ప్రకటించింది. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలలో ఆశావహుల పేర్ల పరిశీలన సాగుతోంది. ఈనెల మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలకు అవకాశం ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది. హస్తం పార్టీలో పీసీసీ స్థాయిలో వడపోత ముగిసి ఏఐసీసీ వద్దకు జాబితా వెళ్లింది.

కాంగ్రెస్ అధిష్ఠానం డీసీసీ, పీసీసీల నుంచి ఆశావహుల పేర్లు స్వీకరించి పరిశీలన చేస్తోంది. నిజామాబాద్ సీటు విషయంలో రెడ్డి సామాజిక వర్గం వైపు అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి ఎక్కువగా అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే సామాజిక వర్గానికి చెందిన ఓ సినీ నిర్మాత సోదరు డు, మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్ పేరుకూడా పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్‌ఎస్‌లో గతనెలలో జరిగిన పార్లమెం ట్ నియోజకవర్గ స్థాయి సమీక్షలో పార్టీ బలోపేతం, ఎన్నికల సమాయ త్తంపై చర్చించారు. ఆశావహుల విషయంలో చర్చ వచ్చినా.. బహిర్గతం చేయకుండా అంతర్గతంగానే సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

బీఆర్‌ఎస్ అభ్యర్థి విషయంలో చివరివరకు ఉత్కంఠ తప్పేలా కనిపించడం లేదు. ఇక్కడినుంచి రెండు పర్యాయాలు కేసీఆర్ కూతురు కవిత పోటీ చేశారు. 2014లో గెలుపొంది.. 2019లో కవిత ఓటమి చెందారు. అనంతరం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ఇక్కడే కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కవిత కానీ, పార్టీ కానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. బీసీ అభ్యర్థిని బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో మున్నూరు కాపు, పద్మశాలీ సామాజిక వర్గాల నుంచి అభ్యర్థి అన్వేషణ జరుగుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఏది ఏమైనా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థుల విషయంలో మరికొన్ని రోజుల తర్వాత స్పష్టత రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించి ముందంజలో ఉన్న బీజేపీ ప్రచారంలోనూ ముందంజలో ఉండడానికి ప్రయత్నిస్తోంది. జగిత్యాలలో ప్రధానమంత్రి బహిరంగసభ నిర్వహించి ఎన్నికల్లో సత్తాచాటేందుకు కమలనాథులు ప్రయత్నాలు చేస్తున్నారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

మల్యాల, మార్చి 13: కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలకు బుధవారం సాయంత్రం అంకురార్పణ చేశారు. ఆలయ అర్చకులు విష్వక్సేన ఆరాధన, పుణ్యహవాచనం, అంకురారోహణ, అఖండ దీపస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఎనిమిది మంది డీబార్

జగిత్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బుధవారం నిర్వహించిన రసాయన, వాణిజ్య శాస్త్ర పరీక్షల్లో 5,966 మంది విద్యార్థులకు గాను 178 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు నోడల్ అధికారి నారాయణ బుధవారం పేర్కొన్నారు. 21 పరీక్షా కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీలు చేయగా ఎనిమిది మంది విద్యార్థులను డీబార్ అయ్యారు. కోడిమ్యాలలో ఒకరు, మల్యాలలో ఐదుగురు, జగిత్యాలలో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడగా డీబార్ చేసినట్లు నోడల్ అధికారి వివరించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం



పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 13: ధర్మపురి క్షేత్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు వొన్నోజుల నరేష్‌శ ర్మ, వడ్లూరి ప్రశాంత్‌శర్మ, అర్చకులు, వాస్తు సిద్ధాంతి చిటనోజి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్వామివారల కల్యాణోత్సవం జరిపారు. సాయంత్రం రథయాత్ర నిర్వహించారు. భక్తులు స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కల్యాణానికి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఉప్పుల రమేష్-జ్యోతి, బొంపెల్లి మహేష్-స్వరూప దంపతులు పుస్తెలు, మట్టెలు బహూకరించారు. ఈ సందర్భంగా నేరెళ్ల రాజేష్‌గౌడ్-భవాని దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. మండల వడ్రంగి సంఘం అధ్యక్షులు మడప శ్రీనివాస్-కృష్ణవేణి భక్తులకు అన్నదానం చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వ్య వస్థాపకులు కుంబాజి రవిప్రసాద్, కమిటీ అధ్యక్షులు దేవరకొండ గంగన్న, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, వేముల నాగలక్ష్మి-రాజేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

డీఏ, పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి

పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్

రాయికల్, మార్చి 13: రాయికల్, భూపతిపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల డీఏ బకాయిలు చెల్లించాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్‌లో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరంతో పాటు గత సంవత్సరం డీఏ బకాయిలు రాక సీపీఎస్ ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఆర్‌సీ బకాయిలు మూడు మాత్రమే వచ్చాయని, ఇంకా 15 బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంతడుపుల గంగరాజం, మండల అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపాముల రమేష్, కార్యదర్శి దొంతి సతీష్, కడకుంట్ల అభయ్‌రాజ్, ఉషకోల రాము, లక్కడి రాజరెడ్డి, సిలివేరి రమేష్, సురేందర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకున్న బోగ శ్రావణి

సారంగాపూర్, మార్చి 13: మండలంలోని పోతారం గ్రామంలో గల లక్ష్మీదేవి అమ్మవార్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి బుధవారం దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ ఆధ్వర్యంలో నాయకులు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎండబెట్ల వరుణ్‌కుమార్, గుర్రం భీమన్న, వేణు, రమేష్, చందు, రాజేశం, రమేష్, వెంకటేష్, లక్ష్మణ్, చిరంజీవి, ప్రదీప్, స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

కేంద్ర పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలి

జగిత్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. బుధవారం ప్రధానమంత్రి- సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం దేశవ్యాప్తంగా వర్చువల్ పద్ధతిలో ప్రధాని చేతులమీదుగా ప్రారంభించారు. జగిత్యాల పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల ఆడిటోరియంలో ప్రత్యేకంగా స్క్రీన్‌లను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అణగారిన వర్గాలకు చెందిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ యాస్మిన్ బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

భూసేకరణ పనులు త్వరగా చేపట్టాలి

జిల్లాలో రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు త్వరగా చేపట్టాలని కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేంద్రమంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆయా జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జాతీయ రహదారి నంబరు 63, రాష్ట్ర రహదారి నంబరు 563 నిర్మాణ పనులకు భూసేకరణ పనులు నిర్దిష్ట సమయానికి జరగాలని ఆదేశించారు. గతంలో సేకరించవలసిన భూములతో పాటు కొత్తగా ప్రతిపాదించిన భూముల సేకరణ తొందరగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో మధుసూదన్, భూకొలతల సహాయ సంచాలకులు వెంకటరెడ్డి, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం వాహనం బోల్తా



రహదారిపై బోల్తాపడిన మద్యం వ్యాన్

మల్యాల, మార్చి 13: కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల మండలం రాజారం సమీపంలో గల వీఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల వద్ద మద్యం తరలిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. కరీంనగర్ మద్యం డిపో నుంచి కోరుట్లకు డీసీఎం వ్యాన్‌లో మద్యం తరలిస్తున్నారు. కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న ఆటోకు సైడ్ ఇచ్చే క్రమంలో వ్యాన్ అదుపుతప్పి రహదారిపైనే బోల్తాపడింది. దీంతో అందులోని దాదాపు ఐదు లక్షల రూపాయల విలువైన మద్యం సీసాలు పగిలినట్లు తెలుస్తోంది. వాహనం రహదారిపై బోల్తా పడడంతో రహదారికిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కుమారస్వామి వాహనాల రాకపోకలను పునరుద్ధరించి బోల్తాపడిన వాహనంను పక్కకు తరలించారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



కండక్టర్‌ను సన్మానిస్తున్న అధికారులు

జగిత్యాల రూరల్, మార్చి 13: బస్సులో పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి బాధితురాలికి అప్పగించి ఓ ఆర్టీసీ కండక్టరు తన నిజాయితీ చాటుకున్నారు. జగిత్యాల డిపోలో షబానా బేగం కండక్టరుగా విధులు నిర్వహిస్తోంది. ఇటిక్యాల బస్సులో వెళ్తున్న క్రమంలో బిట్ల లక్ష్మి తన తులంనర బంగారం పుస్తెలతాడు గొలుసును పోగొట్టుకుంది. ఆ గొలుసు కండక్టరుకు దొరికింది. దీంతో ఆర్టీసీ అధికారులకు అప్పజెప్పగా అధికారులు బాధితురాలు లక్ష్మికి అప్పజెప్పారు. నిజాయితీ చాటుకున్న కండక్టరును ఆర్టీసీ అధికారులు, లక్ష్మి కుటుంబ సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

జగిత్యాల రూరల్, 13: ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు జగిత్యాల రూరల్ మండలంలోని మోతెలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ బెటాలియన్ ఇన్‌స్పెక్టరు రాజేంద్రకుమార్ సరోజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది అనిల్‌కుమార్, రాకేష్, ఆబారి, భూపేంద్ర సింగ్ పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్

మెట్‌పల్లి, మార్చి 13: మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు బుధవారం పట్టుకున్నట్లు సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లి అనుబంధ గ్రామానికి చెందిన తిమ్మని విజయనిర్మల అను మహిళ తన కూతరుతో కలిసి ఈనెల 11న ఇంటికి తాళం వేసి ఇబ్రహీంపట్నంలోని బంధువుల వద్దకు వెళ్లారు. ఇంట్లోని బీరవాలో దాచుకున్న 20 తులాల వెండి ఆభరణాలు, రెండు గ్రాముల బంగారు కమ్మలు, రూ. 24వేల నగదు, ఒక ల్యాప్‌టాప్ ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఎస్సై సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన కుంచపు వెంకటేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా వివరాలు తెలిపారు. నిందితుడి నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 20 తులాల వెండి అభరణాలు, రెండు గ్రాముల బంగారు కమ్మలు, రూ. 24వేల నగదు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పట్టణంలో కొంత కాలం నుంచి ద్విచక్రవాహనాలను దింగిలిస్తున్న సచిన్ రాందాస్‌ను పట్టుకున్నారు. రాందాస్ మహారాష్ట్ర నుంచి ఉపాధికి వచ్చి వేంపేట గ్రామానికి వచ్చాడు. రాందాస్‌ను నుంచి మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దొంగలను పట్టుకున్న ఎస్సై చిరంజీవి, ఏఎస్సై అశోక్‌రావు, మహేందర్, రమేష్‌ను సీఐ అభినందించారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ నవీన్, ఎస్సై చిరంజీవి

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	Cinepolis సుధా - శాలిబండ 1.40PM		మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20		
	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్					మెదక్
రాధిక ఎ/సి - వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్	రామకృష్ణ 70 - షాద్‌నగర్	శ్రీనివాస - చౌటుప్పల్	సాయిదత్త - మెదక్
జెమిని 70 - వరంగల్	సీతారామ - మణుగూరు	చంద్ర 70 - ధర్మపురి	పరమేశ్వరి - కొత్తకోట	లక్ష్మి 70ఎంఎం - మాల్	శ్రీనివాస - సిద్దిపేట
అమృత 70 - హన్మకొండ	కళాంజలి - ఇల్లందు	శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	పార్థసారథి - కల్వకుర్తి	మల్లీశ్వరి - తిరుమలగిరి	నటరాజ్ - సంగారెడ్డి
శ్రీకృష్ణ క.మం - జనగాం	వెంకటరామ 70 - తల్లాడ	ఎస్.ఆర్ సినిమాస్ - మంథని	వనయాంబ - ముక్తిపాడు	వసుంధర - భువనగిరి	మహేశ్వరి - సదాశివపేట
జయశ్రీ - నర్సంపేట్	వాసవి 70ఎంఎం - మధిర	నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా	పద్మావతి - దామరచర్ల	మోహన్ - జహీరాబాద్
	శివం 70 ఎ/సి - సారపాక	దేవి 70 - నిజామాబాద్	రాఘవేంద్ర - మక్తల్	వెంకటరమణ - నేరేడుచర్ల	
	బాలాజీ - కల్లూరు		వెంకటేశ్వర - కొల్లాపూర్	విజయలక్ష్మి - నాంపల్లి	

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్2 నోవు - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
- PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
- PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 1.30pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
- INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
- Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

	రేపటి నుండి
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఈశ్వర్ - అత్తాపూర్
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	BR హైటెక్ 70 - మాదాపూర్
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	సూపర్ 70ఎంఎం - బాలాపూర్
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినిమాస్ - బాలానగర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాక్కూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
Cinepolis సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విక్టోరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ మీరజ్ - రాయచూర్

BHIMAA SHIVA THANDAVAM **నేడే చూడండి**



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్కూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM	సినిమాస్ - బాలానగర్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.40PM	సినిమాస్ - చందానగర్ 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM	INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM	సినీటౌన్ - మియాపూర్ 2.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM	Cinepolis సుధా - శాలిబండ 12.00PM	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.05PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM	స్కైమాల్ - సనత్‌నగర్ 2.15PM
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.15PM	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM	టివోలి - సికింద్రాబాద్ 1.00PM
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 7.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25PM	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విక్టోరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాక్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM	11.00,2.00,6.00,9.00

- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
- PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూరు	నారాయణ 70 - హుస్నాబాద్	రాజశ్రీ 70 - రాయికల్
తిరందాస్ 70 - కరీంనగర్	నేషనల్ 70 - కల్వకుర్తి	తారా 70 - మోత్కూర్	శ్రీకృష్ణ 70 - మర్పల్లి
నటరాజ్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - చొప్పదండి	శాంతామహల్ - ఆందూర్	హరిహర - జమ్మికుంట
శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట	జయ డీలక్స్ - పరకాల	పద్మలక్ష్మి - అచ్చంపేట
అలంకార్ - సూర్యాపేట	శ్రీనివాస 70 - వనపర్తి	సాయిదత్త 70 - మెదక్	భారతీయ క.మం - వర్ధన్నపేట
	రుచిత 70 - కారేపల్లి	సినీమ్యాక్స్ - జహీరాబాద్	అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడుతున్నట్లు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రిక్తత మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్లు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్లు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తాం"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కషీష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)





అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమీర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు శిక్ష

జగిత్యాల టౌన్, మార్చి 13 : హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదుతో పాటు రూ. 1,000 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు అదనపు సెషన్స్ జడ్జి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన డొక్క రాజారం అనే వ్యక్తి వేములవాడ దైవ దర్శనానికి వెళ్లాడు. మరుసటి రోజు జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్‌లో 19 అక్టోబరు 2022 రోజున తన స్నేహితులతో మద్యం తాగుతున్న సమయంలో డొక్క రాజారం, కడమంచి మస్తాన్ అనే ఇద్దరు వ్యక్తులకు మధ్య రూ. 500 విషయంలో గొడవ జరిగింది. ఈ పగను మనసులో పెట్టుకుని చెట్టుకింద నిద్రిస్తున్న రాజారం తలపై మస్తాన్ బండరాయితో హత్యాయత్నం చేశాడు. దీంతో స్థానికులు రాజారాంను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య గంగామణి జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ కిషోర్ కేసు నమోదు చేశారు. అదనపు పీపీ మల్లేశం కేసు వాదించగా ప్రస్తుత ఎస్సైతో పాటు కోర్టు పోలీసులు కిరణ్ కుమార్, శ్రీనివాస్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి మస్తాన్‌కు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ముద్దాయికి శిక్ష పడడంలో కృషిచేసిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

భీమారం, మార్చి 13: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని దేశాయిపేటలో గ్రామంలో జరిగింది. ఇల్లెందుల శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి తన తల్లి ఇంట్లో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి సమయంలో దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు తెలిసింది. కుటుంబసభ్యులు బుధవారం ఉదయం ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. దొంగిలించిన బంగారం విలువ రూ.1.80 లక్షలు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

కొడిమ్యాల, మార్చి 13 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాకర్ ను బుధవారం కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని నల్లగొండ గ్రామంలో పట్టుకున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మంగళవారం చింతల్లపలి, సండ్రల్లపల్లి వద్ద రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండ అక్రమంగా ఇసుకను తరలిస్తె వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

జగిత్యాల టౌన్, మార్చి 13: ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. గోవిందుపల్లికి చెందిన బొంత ఉపేంద్ర(26) అనే యువకుడు పట్టణంలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తీవ్ర మనోవేదనకు గురైన ఉపేంద్ర బుధవారం అన ఇంట్లో లుంగితో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

● బావిలో పడి వృద్ధుడి మృతి..

ప్రమాదవశాత్తు చేద బావితో పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన పట్టణంలోని జెండామయిలా ప్రాంతంలో చోటు చేసుకుంది. అబ్దుల్ ఖయ్యూం(75) అనే వృద్ధుడు అర్ధరాత్రి మల మూత్రానికి వెళ్లి ప్రమదవశాత్తు చేద బావిలో పడి మృతి చెందాడు. మృతుడి కుమారుడు సలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా శారద



ధర్మపురి, మార్చి 13: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా ధర్మపురి పట్టణానికి చెందిన భీమనాతి శారదను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకం కోసం కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు వీరమోహన్, రాష్ట్ర సంఘాల పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై ఫిర్యాదు

కథలాపూర్, మార్చి 13: కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలనను చూసి జీర్ణించుకోలేని పలువురు బీఆర్ఎస్ నాయకులు ఫేస్‌బుక్, వాట్సాప్‌లో అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఆరోపించారు. రమేష్‌రావు అనే వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సై నవీన్‌ను కోరారు. మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, కాశవత్రీ వంశీ, మోహన్, సత్యనారాయణ, అశోక్, గోరేమియా తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

రాయికల్, మార్చి 13: మండలంలోని అల్లీపూర్‌లోని గడికోట ప్రాథమిక పాఠశాలలో, ఓఎన్‌జీసీ వారిచే గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బీజేపీ నాయకులు బ్యాగ్‌లను బుధవారం పంపిణీ చేశారు. వికసిత్ భారత్ ప్రోగ్రాం ద్వారా ఎంపీ ధర్మపురి అర్వింద్ పంపిన బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలె చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజేందర్, ఎర్రవేని రవి, రాజశేఖర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి, ఎంపీటీసీ భోగ వందన, బీసీ సెల్ మండలాధ్యక్షుడు భోగ గంగాధర్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, సర్పరాజుపూర్, పైడిమడుగు, జోగినిపల్లి మాదాపూర్, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, వెంకటాపూర్ సంగెం గ్రామాలలోని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఆయా గ్రామాల బీజేపీ నాయకులు బ్యాగ్‌లు, టేబుల్ మెట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో యూసుప్‌నగర్ మాజీ సర్పంచ్ తుక్కారాం గౌడ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, చిన్నమెట్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు పంచరి విజయ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

భీమారం, మార్చి 13: మండలంలోని గోవిందారం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో పాఠశాల విద్యార్థులు అమ్మాయిల విభాగంలో అద్దినవేణి రజిత, భూపతి అమూల్య, బోడ మహేశ్వరి, అబ్బాయిల విభాగంలో పల్లికొండ పవన్, పిట్టల నవదీప్, నూకల జస్వంత్, పొన్నం రిశ్వంత్‌లు ఎంపికైనట్లు సాఫ్ట్ బాల్ సెక్రెటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు. వీరు ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ ప్రశాంత్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఎండీ అష్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షిప్త సమాచారం..

జగిత్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉప్పరిపేటలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి పద్మనాయక వెలమ యూత్ యువకులు లక్ష రూపాయలను విరాళం అందించి తమ భక్తిబావాన్ని చాటుకున్నారు.

కొడిమ్యాల: మండలలోని పూడూర్‌లోని సబ్ సెంటర్‌లో బుధవారం కుష్ఠు వ్యాధి నిర్ధారణపై డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎస్ శ్రీనివాస్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చర్మంపై రాగి రంగు మచ్చలు, ఎరుపు రంగు మచ్చలు ఏర్పడితే ఆశావర్కర్లు సర్వే చేస్తూ పరిశీలిస్తారన్నారు.

బుగ్గారం: మండలంలోని గోపులపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో పలు సీసీ రోడ్ల పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ ప్రారంభించారు.

రాయికల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలు బాగా రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రామాజీపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గజ్జెల నరేందర్ అన్నారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

కథలాపూర్: మండలంలోని బొమ్మెన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు చెప్పారు. ఉపాధ్యాయులతో అనుబంధం జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని వ్యాపారస్థులు తప్పనిసరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మోహన్ హెచ్చరించారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు లైసెన్స్‌లు, వాటర్ ప్లాంట్‌లకు మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




వెల్గటూర్, బుగ్గారంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్, మార్చి 13: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో 94 మంది లబ్ధిదారులకు రూ.94,10,904 విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం నిరుపేద వర్గాలవారికి వరం లాంటిదన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తరువాత విడతలో అందజేస్తామని ఆందోళన చెందవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేంధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

యువతీయువకులు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. బుధవారం వెల్గటూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, ఆర్మీ తదితర ఉద్యోగాల అర్హత సాధనకు జిమ్‌లను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మేరుగు మురళి, ఎంపీటీసీలు మంజుల, తిరుపతి పాల్గొన్నారు.

● కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి..

బుగ్గారం: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను బుదవారం విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఏ కష్టం వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాదినేని రాజమణి, జడ్పీటీసీ బాదినేని రాజేందర్, తహసీల్దార్ మజీద్, వైస్ ఎంపీపీ సుచేందర్, మండల కో అప్షన్ సభ్యులు అబ్దుల్ రహమన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌క్వాష్ అసెస్మెంట్‌లో ఎంపికైన దొంతాపూర్ పల్లె దవాఖాన

ధర్మపురి, మార్చి 13: ధర్మపురి మండలంలోని దొంతాపూర్ పల్లె దవాఖాన ఎన్‌క్వాష్ (ఎన్‌క్యూఏఎస్) అసెస్మెంట్‌లో ఎంపికైందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 30న డాక్టర్ మాన్‌సింగ్ జాట్, డాక్టర్ సియారాంశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెస్మెంట్‌లో దొంతాపూర్ పల్లె దవాఖాన 93 శాతం సాధించింది. ఇందు కోసం ఈ దవాఖానకు రాబోవు మూడు సంవత్సరాలు ప్రతి ఏటా రూ 1.26 లక్షలు ప్రభుత్వ నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రమాణ పరీక్షలో పాల్గొని విజయవంతం చేసిన వైద్యాధికారి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన గ్రామపంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొండపెల్లి రాంచందర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బీర్‌పూర్, మార్చి 13: మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి లచ్చాలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ మసర్తి రమేష్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి మండలంలోని ఆయా శాఖల అధికారులు తగు సమాచారంతో సమయానికి రావల్సిందిగా కోరారు.

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

జగిత్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి రాసిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలను జగిత్యాల పట్టణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపేట కుమ్మరి సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మొల్లమాంబ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో శ్రీకృష్ణ దేవరాయల కాలంలో తొలి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. మహిళలతో పాటు కుమ్మరి కులస్తులు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిరికొండ రాజన్న, 10వ వార్డు అధ్యక్షుడు సిరికొండ ధర్మయ్య, నాయకులు మామిడి పెల్లి మహిపాల్, సిరికొండ వెంకటి, చింతకింది నరేష్, రాజలింగం, మల్లేశం, శంకరయ్య, మొండయ్య, రాజిరెడ్డి, నారాయణ, శేఖర్, లక్ష్మణ్, రాజశేఖర్, వెంకటేష్, లింగారెడ్డి, శ్రీనివాస్, రాము ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు



కోనాపూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కొడిమ్యాల, మార్చి 13: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో, మండలంలోని సండ్రల్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌లో భాగంగా బుధవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. చిన్నారులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు సూచించారు. కార్యక్రమాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమ, అంగన్‌వాడీ టీచర్లు హసీనా, సుజాత, మమత, విజయలక్ష్మి, హెచ్ఎం ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మల్లాపూర్: పోషకాహారాన్ని తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకర్మ అన్నారు. బుధవారం మండలంలోని ముత్యంపేటలోని అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యా, బాల సందర్శన, పిల్లల పుస్తక, చిన్నారుల బరువు, ఎత్తులను తీసుకున్నారు. పౌష్టికహారం తీసుకోవడంలో ఎలాంటి వ్యాధులు, చిన్నారుల్లో ఎలాంటి లోపాలు దరిచేరవని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, లక్ష్మి, క్రిష్ణవేణి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ అంగన్‌వాడీ సెక్టారులో ప్రభుత్వ పాఠశాలలో పోషణ్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ లత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అంగన్‌వాడీ సేవలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోషకాహారం విలువలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు రౌడి షీటర్ల అరెస్టు.. రిమాండ్

కోరుట్ల, మార్చి 13: పట్టణానికి చెందిన ఇద్దరు రౌడీషీటర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోరుట్ల సీఐ సురేష్‌బాబు తెలిపారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను సీఐ వివరించారు. పట్టణానికి చెందిన విత్తనాల నాగరాజు, గుడ్ల విశాల్ అనే వ్యక్తులు గత సంవత్సరం పట్టణంలో జరిగిన మాజీ కౌన్సిలర్ భర్త పోగుల లక్ష్మీరాజం హత్య కేసులో ప్రధాన నిందితులుగా ఉండి జైలు నుంచి ఇటీవల విడుదలై వచ్చారు. వీరు ఇద్దరు మరో ఇద్దరుతో కలిసి కోరుట్ల పట్టణంలో ప్రముఖులను టార్గెట్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మార్చి 1వ తేదీన పట్టణానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్‌ను 50,000 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేసి ఇవ్వకుంటే చంపుతామని బెదిరించగా రూ. 20 వేలు ఇచ్చారన్నారు. ఫిర్యాదుతో విచారణ చేపట్టి పోలీసులు రెండు టీంలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం పట్టణ శివారులో ఉన్నారన్న సమాచారంతో కోరుట్ల, మేడిపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్, శ్యాంరాజు వారి బృందాలతో దాడి చేయ్యగా అక్కడ కారులో విత్తనాల నాగరాజు, గుడ్ల విశాల్ ఉన్నట్లు గుర్తించారు. కారులో తనిఖీ చేయగా రెండు తల్వార్లను స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. విత్తనాల నాగరాజు, గుడ్ల విశాల్‌తో పాటు వారు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల, మేడిపల్లి ఎస్ఐలు కిరణ్‌కుమార్, శ్యాంరాజు, పోలీసు సిబ్బంది ఎల్లయ్య, విజయ్, సంతోష్‌ను సీఐ అభినందించారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న జడ్పీ చైర్ పర్సన్, నాయకులు

జగిత్యాల/రాయికల్/బీర్‌పూర్/మెట్‌పల్లి/ మెట్‌పల్లి రూరల్ మార్చి 13: భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో అన్నదానం నిర్వహించి, అభయాంజనే య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జాగృతి నాయకుడు మల్లేష్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోళి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ ఉన్నారు. రాయికల్ పట్ట ణంలో కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్‌చైర్మన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. బీర్‌పూర్ మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచంద ర్‌రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో నాయకు లు ఎండీ జావిద్, శ్రీకాంత్ రాజు, మార్గం రాము, రేండ్ల పురుషోత్తం, మెట్‌పల్లి మండలంలోని జగ్గసాగర్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్‌గౌడ్, ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు డాకూరి వెంకటేష్, బద్దం రాజేష్, బొల్లె సాగర్ పాల్గొన్నారు.

ఆవుల తరలింపును అడ్డుకున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, మార్చి 13: మండలంలోని బండలింగాపూర్ శివారులో గల గండి హన్మాన్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద బుధవారం ఆవుల తరలింపును పోలీసులు అడ్డుకున్నారు. ఇబ్రహీపట్నం ఎస్ఐ అనిల్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో టిఎస్ 20 టి 6283 నంబర్ గల డీ సీఎం వ్యాన్ జగిత్యాల నుంచి నిజామాబాదు వైపు అనుమతి లేకుండా 39 ఆవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. ఆవులను తరలిస్తున్న వ్యక్తి వద్ద సరైన ఆదారాలు లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేసి ఆవులను తాటిపల్లి గ్రామంలోని సురభి గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. తరలిస్తున్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కోర్పాన్ మండల గడ్చందూర్ గ్రామానికి చెందిన షేక్ సల్మాన్, అసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన వ్యాన్ డ్రైవర్ పఠాన్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో లాండ్రీ షాపు దగ్ధం

మల్లాపూర్, మార్చి 13: మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అరిపల్లి శ్రీనివాస్ లాండ్రి షాపు మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయింది. గ్రామానికి చెందిన అరిపల్లి శ్రీనివాస్ కొంతకాలం నుంచి లాండ్రి షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం షాపులో పనులు ముగించి రాత్రి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అందులో ఉన్న బట్టలు, యంత్ర సామగ్రి, ఫర్నీచర్ కాలిపోయింది. దీంతో నాలుగు లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగిందని శ్రీనివాస్ వాపోయాడు. ప్రమాదస్థలాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించి శ్రీనివాస్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం





జగిత్యాలలో సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, నాయకులు, ధర్మపురి, కోరుట్లలో క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య నాయకులు

జగిత్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వివిధ కులాల అభివృద్ధే ధ్యేయంగా కార్పొరేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. కార్పొరేషన్ల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని హర్షిస్తూ జిల్లా కేంద్రంలో పలు కుల సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పద్మశాలి, ఆర్య వైశ్య సంఘం, మున్నూరు కాపు సంఘం, ముదిరాజ్ సంఘం, గంగపుత్ర సంఘం నాయకులు వేర్వేరుగా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు విప్‌లు లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి మాట్లాడారు. కార్యక్రమాల్లో పద్మశాలి సంఘం నాయకులు చంద్రం, మహేష్, జితేందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు రాజశేఖర్, హరి అశోక్ కుమార్, అంజన్న, ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దులు. మహేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు కమటాల శ్రీనివాస్, కొత్త మోహన్, జిల్లా గంగాధర్, అనిత, దేశాయ్, గంగ పుత్ర సంఘం నాయకులు రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

● రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ బుధవారం జగిత్యాల ఆర్యవైశ్య సంఘం, రా రైస్ మిల్లర్ల సంఘం నాయకులు బట్టు ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు.

ధర్మపురి: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రకటించడంపై ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు గాంధీ చౌక్ వద్దకు చేరుకుని నినాదాలు చేస్తూ టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా నిరుపేద వైశ్యులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ మాజీ ప్రెసిడెంట్ జక్కు రవీందర్, మండల అధ్యక్షుడు కూరగాయల సంతోష్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చౌడారపు సతీష్, తిమ్మాపూర్ పీఏసీసీఎస్ చైర్మన్ సాయిని సత్యనారాయణ, పప్పుల శ్రీనివాస్, గండె శ్రీనివాస్, గునిశెట్టి రవీందర్, పిన్న శ్రీనివాస్, గునిశెట్టి శ్రీనివాస్, గునిశెట్టి కోటయ్య, చాడ శ్రీనివాస్, అశోక్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

● మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపగా ధర్మపురి నంది చౌక్‌వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేశ్, నాయకులు పాల్గొన్నారు.

భీమారం: రాష్ట్ర కేబినేట్ సమావేశంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల బుధవారం భీమారం మండల కేంద్రంతో పాటు కమ్మరిపేట కాపు సంఘ భవనంలో మున్నూరుకాపు కులస్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని నాచుపల్లిలో పద్మశాలి కార్పొరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పద్మశాలీ సంఘం నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్, శ్రీనివాస్, శంకర్, రాజేశం, గణేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బుధవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సీఎం చిత్రపటానికి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీద ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదంగ ఆంశమన్నారు. కార్పొరేషన్ ద్వారా నిరుపేదలైన ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగడానికి ఎంతోగానో సహయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కోట కిరణ్‌కుమార్, చాడ సురేష్, దొంతుల సంతోష్, చకినం కేదార్, చింతల కుమార్, పడిగెల శ్రీనివాస్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, శ్రీనివాస్, బండారి గోపి, రేగళ్ల సాయి, బండారి ప్రసాద్, ఎలగందుల సంతోష్, హరీష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని పలువార్డులలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వీరబత్తిని దశరథం ఆధ్వర్యంలో వాసవి మహిళ క్లబ్ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వార్డు వాసవి మహిళ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలోని భీముని దుబ్బ ప్రాతంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తిరుమల గంగధర్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపారు. వెంకటేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, మ్యాకల నర్సయ్య, సంఘ లింగం, మురళి పాల్గొన్నారు. పద్మశాలి కార్పొ రేషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ బుధవారం పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో పద్మశాలి సంఘ సభ్యులు సీఎం రేవత్ రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జు జువ్వాడి నర్సింగరావుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, సంఘ నాయకులు అడెపు మధు, ముల్క ప్రసాద్, మచ్చ కవిత కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు సంగ లింగం పాల్గొన్నారు.